కథానిక:

# సాలెపట్టు

మూలం :
నర్గీష్ కొఠవాలా

అనువాదం :
శ్రీ జి. లక్ష్మీనారాయణ

వీధితలుపు కొట్టుతున్న చప్పుడు అకస్మాత్తుగా వినిపించటంతో కుమార్ పండిట్ ఆశ్చర్యపోయాడు. పుస్తకం పక్కన పెట్టి కుర్చీలో కూర్చున్నవాడల్లా లేచాడు. ఇల్లాంటి వేళకానివేళ వచ్చింది. ఎవరై వుంటారు! తలుపు తీయటానికి ప్రయత్నం చేసే, మళ్లా చిన్నగా త్వరత్వరగా తలుపు తట్టుతున్న చప్పుడు వినిపించింది. త్వరగా వెళ్ళి తలుపు తీశాడు. కాని అతనెంత ఆశ్చర్యపోయిందీ, కనపడకుండా ఒక యువతిని చూడటంలోనే తెలుస్తున్నది.

'నేను లోపలికి రావచ్చునా!' మృదువుగా అడిగిందా యువతి.

కుమార్ కళ్లు చెదిరినై. 'పొరపాటున ఎవరింటిల్లో అనుకుంటున్నారో..' అని ఇంకా ఏదో చెప్పబోతూంటే వేటకాడు తరుముతున్న లేడిలా తనభుజం మీదుగా వీధిలోకి దృష్టిసారించి వెంటనే జారుకుంది గదిలోకి. స్పైగా తలుపు వేసింది. కుమార్ ఆశ్చర్యానికి అంతులేకపోతున్నది. ఆ యువతిని పరిశీలనగా చూశాడు. చిన్న మనిషి, మృదువుగా కుదురైన రూపం మెత్తటి నల్లటి వంకుల జుట్టు. విశాల నేత్రాలు. ఆకుపచ్చపట్టుచీర కట్టుకున్నది. చేతిలో లెదర్ బ్యాగు. ఆమె మాట్లాడుతుందేమో చూచాడు కాని ఆమె ఏమీ పలకక పోయేసరికి, అతనే ప్రారంభించాడు.

'సరే, లోపలికి రానే వచ్చావు! కూర్చో. నీ వెవరో, ఎందుకిలా వచ్చావో తెలుసుకోవచ్చా?'

నిమిష కాలం నిశ్శబ్దంగా వుండి తడబడుతూ అన్నదామె: 'కానేపు మీ యింట్లో తలదాచుకోవటానికి దయవుంచి ఆశ్రయమిస్తారా?'

'ఆశ్రయమా! తల దాచుకోవటానికా" ఏమొచ్చింది?' ఆశ్చర్యంగా అడిగాడు కుమార్.

'ఆఁ – ఏం లేదు, ఏమీ లేదు.. వాన.'

'వానా?' కుమార్ పండిట్ పరిశీలనగా చూశాడు, ఆమె కట్టుకున్న పట్టుచీరెకేసి. పూర్తిగా పొడిగానే వుంది. 'వాన లేదే!' అన్నాడు.

'లేదు, లేదు... తుఫాను వచ్చేట్లుగా వుంటే... ఇబ్బందిపడతానేమో నని...'

ఆమెముఖంలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది.

కుమార్ కిటికీదగ్గిరికి వెళ్లి బయటికి వంగి చూశాడు. ఊహుఁ. వానమబ్బు ఒక్కటే లేకపోతే! బాగా నక్షత్రాలు మెరుస్తూంటే! 'అబ్బే, ఏమీ...' అంటూ వెనక్కి తిరిగాడు. ఆందోళన, వికారం స్పష్టంగా పేరుకట్టిన ఆమెముఖం చూసి, వెంటనే ఆగాడు. తెలతెలపోతూన్న ఆ



యువతి చిన్న ముఖం, తీర్చిదిద్దినట్లు కనిపించే కనుబొమ్మలు, బ్యాగును పట్టుకున్న సీతాకోకచిలుక రెక్కల్లాంటి చేతులు... ఇలా కనిపించటంతో కుమార్ పండిట్‌కు అదోలా అనిపించింది. అందమైన ముఖభంగిమ చూడటంతోనే విరహతాపం అనుభవించే రకం కాదు కుమార్ పండిట్. పైగా సరిగా చెప్పాలంటే ఆమె అందకత్తె కాదు. కాని ఏమిటో అదో విధమైన ఆకర్షణ ఆమెలో వుంది.

'నీవు ఎందుకు వచ్చింది చెప్పటం అంత యిష్టంలేకపోతే చెప్పటం మానేయ్‌లే. సరే, ఆ కుర్చీలో కూర్చో!' కిటికీదగ్గర వున్న కుర్చీ చూపెట్టి అన్నాడు.

'మీరు మరోలా అనుకోకుంటే మరో కుర్చీలో కూర్చుంటా. కిటికీదగ్గరగా కూర్చుంటే ఈదురుగాలి.' అన్నదా యువతి.

'ఈదురుగాలా?' కిటికీకేసి చూశాడు. ప్రశాంతమైన రాత్రి. పట్టుతెరలుకూడా చలించటం లేదు. 'సరే, నీ యిష్టం' అన్నాడు కుమార్.

'మిమ్మల్ని ఇబ్బందిపెట్టటం నాకు కష్టంగానే వుంది. ఇల్లు చాలాదూరంలో వుంది. ఇప్పటికే అలసిపోయాను?'

'నీ తల్లిదండ్రులతో వుంటున్నావా?' మరేమీ తోచక అడిగాడు.

'బాబాయియింట్లో...' అని ఆమె మొదలుపెట్టి 'కాదు కాదు మా అన్నయ్య యింట్లో వుంటున్నాను.' అంది.

కుమార్ 'నీ సంగతి పసికట్టానే.' అన్నట్లుగా చిరునవ్వు నవ్వాడు. అబద్ధాలు చెప్పటంకూడా చేతకాదే, అనిపించింది కుమార్‌కు.

'సరే! బాబాయో లేక అన్నయ్యో తేల్చుకుని చెప్పు. అది కాదు పిల్లా; ఏదైనా చెప్పదలచుకున్నప్పుడు, ముందుగానే ఆలోచించుకోవాలి!'

కాసేపు నిశ్శబ్దంగా వుండి, కుమార్ తనలో తాను అనుకున్నట్టుగా 'ఒక అబద్ధం చెప్పటానికి నూరు అబద్ధాలతో సాలీడుగూడు అల్లాలి?' చిన్నగా అన్నాడు.

ఆ యువతి పెదవులు వణికినై. బిగ్గరగా నిశ్వసించింది. కుమార్ పైకే అన్నందుకు నొచ్చుకున్నాడు.

'క్షమించు! నిన్నిలా చేయిప్రశ్నలు వేసి బాధపెట్టాను!... కాఫీ తీసుకుంటావా? ఈ వేళప్పుడు నా కలవాటు. నా కుర్రాడు అప్పుడే గుర్రుపెడ్తుంటాడు. అందుచేత స్వయంగా నేనే కాచుకుంటాను.'

ఆ యువతి వంటింటిలోకి కుమార్‌ని అనుసరించింది. కాఫీ కాచటంలో సాయం చేసింది. ఇప్పటికి ఇద్దరిమధ్యా దూరం తగ్గి పాతస్నేహితుల్లాగానే మాట్లాడుకుంటున్నారు. కాని ఆ యువతి అలా ఎందుకు వచ్చిందనేవిషయం మాత్రం మళ్లా రాలేదు.

కాఫీ తాగినతర్వాత ఆమెముఖం ప్రకాశించింది. ఆమె మందహాసం చేసింది. చెక్కిళ్లు గుంటలు పడినై. —ఎన్నడూ ఏ యువతీ కుమార్‌ను ఇలా ఇంతగా ఆకర్షించలేదు. ఆ మందహాసమూ, తనపై ప్రసరించే ఆతియ్యటిచూపు—ఆయువతీ తనంటే మంచిఅభిప్రాయమే కలిగినట్లుంది. ఆ కుదురైన చిన్న ఆకారాన్ని చూస్తుంటే తనే ఆమెను రక్షించాల్సినట్లు; ఆమెకు కలిగిన సమస్యలన్నీ తనే తీర్చాల్సినట్లు భావించాడు కుమార్. కాని ఆమెను మళ్లా అడగలేదు, పాతప్రశ్నలు—ఆ విచారముద్ర ఆ ముద్దుముఖాన కనిపిస్తోందేమో నన్న భయమే.

హఠాత్తుగా డోర్ బెల్ వినిపించింది. కాఫీకప్పు జారవిడుస్తోందేమో నన్నంతగా ఆమె నిశ్చేష్టురాలయింది. ముఖం వివర్ణమైంది. 'పోలీస్ !' అన్నది భయంగా.

'పోలీసా !' కుమార్ ముఖంలో తీవ్రత కనిపిస్తోంది. 'ఏమిటీ గొడవంతా ?' అన్నాడు.

పెదవి కొరుక్కుంటూ మాటలకోసం తడబడింది ఆమె. "అంతా యిప్పుడు చెప్పటానికి వీల్లేదండి. దయవుంచి, దయవుంచి రక్షించండి. ఇక్కడ ఎక్కడైనా దాక్కోమంటారా ?' అంటూ పక్కగదిలోకి వెళ్లింది.

మళ్ళా డోర్ బెల్ వినిపించింది. కుమార్ వెళ్లి తలుపుతీశాడు. లావాటి పోలీసొకడు లోపలికి ప్రవేశించాడు.

'మిమ్మల్ని ఇబ్బందిపెట్టున్నానేమో; క్షమించండి ! ఎవరైనా ఆడమనిషి లోపలికి వచ్చిందండి ?'

క్షణకాలం కుమార్ ఆలోచించాడు... ఆందోళన, విచారం వుట్టిపడే ఆమెముచ్చటైన ముద్దుముఖం తనకళ్ళ యెదుటగా కనిపిస్తోంది. రక్షించమని ప్రార్థించటం తన చెవుల్లో గింగురుమంటోంది.

'నన్నిలా అడగటమే.....నిస్సందిగ్ధంగా అన్నాడు కుమార్.

'నాకు తెలుసుండి ! కాని ఈ వీధిలో వున్నవాళ్లందర్నీ అడుగుతున్నాం. ఎంతో దూరం వెళ్లివుండదు. ఇక్కడెక్కడో తలదాచుకుంటుంది కాసేపు. అయితే ఏ ఆడమనిషీ ఇటు రానట్టేనాండి ?'

మళ్లా కుమార్‌కు సమస్య వచ్చింది...ఆ యువతి రక్షించమని ప్రాధేయపడటం చెవుల్లో మారుమ్రోగుతోంది. 'నే చెపుతున్నాగా; నే నీలాంటిరకం కాదని నా జీవితం యింతవరకూ ఏ ఒడుదుడుకులు లేకుండానే సాగిపోతున్నది. ఎప్పుడన్నా మా యింటికి వస్తూ పోతూ వుండేది ఒక్క మా చెల్లెలే.'

'క్షమించండి. నాపని నేను చేస్తున్నాను. మీ ఖ్యాతి వినివుంటే మీయిల్లు సోదా చెయ్యటం అనేది పెట్టుకోదలచుకోలేదు.' అని నమస్కరించి వెళ్లిపోయాడు.

తలుపు మూశాడు కుమార్. పోలీస్ పాదధ్వని అంతకంతకూ దూరమై తగ్గిపోతోంది. నెత్తిన బరువు తీసినట్లుగా నిశ్వసించాడు.

పోలీసు అంతగా గట్టిపట్టు పట్టనందువల్ల సరిపోయింది.

'రా, వెళ్లాడు లే!' మృదువుగా అన్నాడు.

అటూ యిటూ అనుమానంగా చూస్తూ, మెల్లిగా వచ్చింది ఆమె. 'మీకు నా కృతజ్ఞత ఎలా తెలియచెయ్యాలో తెలియటం లేదు. అంటూ అతనిచేతులు పట్టుకుంది. వణుకుతున్న చేతిలోంచి బ్యాగ్ జారిపడి, తెరచుకుంది. కుమార్ వంగి, తీసియివ్వబోతూ, నగలూ, రిష్టువాచీ దానిలో చూశాడు. ఆమె అతనిదగ్గిర్నుంచి తీసుకుంది. కుమార్ ముఖంలో తీవ్రత కనిపిస్తోంది.....పోలీస్ ఎంతోదూరం వెళ్లివుండడు. పిలిచి రిపోర్టుయిస్తే...అతని ఆలోచనను ఆమెమృదుసంభాషణ ఆపింది.

'మీరంటే చాలా దయగా వుంటున్నారు. మీ ఋణం ఎలా తీర్చుకుంటానో?' —ఆమెకేసి చూశాడు కుమార్. ఆ నల్లని నేత్రాలు, ఆ ముచ్చటైన ముద్దుముఖం, ఏమిటో మళ్లా ఆకర్షణకు లోనయ్యాడు.

'ఈ గొడవ కాస్త తగ్గనీ. కాసేపు కూర్చొని వెళ్దువు గాని ఈసారి మైదానం అవతలికి దాటిపోగలవు గాని...నిన్ను పోలీసులు

ఎందుకు వెదుకుతున్నారో నీవేమీ చెప్ప నప్పటికీ నీకు సాయంచేస్తున్నా...'

'క్షమించండి, మీకు చెప్పాలనే వుంది. కాని...కాని నన్ను ప్రశ్నించకండి' ఆ యువతి కనురెప్పలు ఆర్పింది. కనబొమ్మలు తిప్పింది.

ఆ సమాధానంతోనే కుమార్ సంతృప్తి పొందవలసివచ్చింది. 'ఓవిధమైన ఆలోచనలు బయలుదేరినై. ఆమె ఏమో పోలీసులు తన కోసం ఎందుకు వెదుకుతున్నదీ,-ఆ రహస్యం చెప్పదు. పోలీసులా ఆమె కోసం తీవ్రంగా శోధిస్తున్నారు. తన యింట్లోంచి వెళ్లగానే, ఎక్కడికి వెళ్తుందో, ఏమి చేస్తుందో తనకి తెలియదు. తన జీవితంలోకి ఎంత అకస్మాత్తుగా వచ్చిందో అంత హఠాత్తుగాను అంతర్ధానమౌతున్నది. ఈ కొద్ది కాలంలోనే ఏ యువతీ చేయలేని పని చేసింది. తనని ఆకర్షించి, తన హృదయాన్ని ఆక్రమించింది.

'మనం మళ్లా కలుసుకునే అవకాశాలు లేవా?' కుమార్ అడిగాడు.

'మిమ్మల్ని మళ్లా చూడటం నా కిష్టమే కాని ఏమో చెప్పలేను'

'నన్ను నమ్మలేవా? ఇంతవరకూ పరీక్షలో నెగ్గలేదూ? ఏమీ లేదు. నీ స్నేహం పోగొట్టుకోవటం నాకు కష్టంగా వుంది. మళ్లా మనం ఒకరినొకరు చూసుకునే...' ఆ యువతిచేయిపట్టుకుని చెప్తుంటే అతని కళ్ళల్లో జ్యోతులు వెలిగినై.

ఆ యువతి మెల్లగా గునుస్తూ అంది. 'మిమ్మల్ని నమ్మకపోవటం కాదు. నమ్మకుండా ఎలా వుంటాను? మీ పరిచయం ఇంతటితో ఆఖరవటం నాకూ యిష్టం లేదు. ...రేపు రండి!'

'ఎక్కడికి?' ఆనందంతో ఆత్రుతగా అడిగాడు అతను.

'మీకు తెలుసుగదూ, ప్రతాప్ బిల్డింగ్స్... ఆ చివర కొత్తగా కట్టేరు. అక్కడో మూడు రోజులు మా స్నేహితురాలిదగ్గిర వుంటాను. రేపు సాయంకాలం నెంబరు మూడు గదికి రండి. నన్ను చూడవచ్చు... అంతా సక్రమంగా గడిస్తే...'

'అంటే పోలీసులు పట్టుకోకుండా వుంటేనా?'

విచారపూరితమందహాసంతో తల వూపింది. 'నేథపచిక్కుల్లో పడ్డాక. ఊఁ. కాని వ్వండి!... సరే నే వెళ్లాలి, ఇహ లేచి తలుపుతీసి వెళ్ళింది. కుమార్ తనూ లేచి దిగబెడతానంటే అనంగీకారం చూపి, కృతజ్ఞతాసూచనగా కరస్పర్శ చేసి వెళ్ళింది.

ఆమె కూర్చున్న కుర్చీలో కూర్చుని ఆలోచనలో నిమగ్నుడైనాడు... ఈ రాత్రి వేళ ఎంత వింతయిన సంఘటన జరిగింది! పోలీసులు వెదుకుతున్న స్త్రీనే తను కలుసుకుని ప్రేమించాడు! ఏమో ఎవరికి తెలుసు. దీని కంతా ఏదో కారణం వుండివుంటుంది. సమయమొస్తే చెప్పకుండా వుంటుందా...'

మర్నాడు ప్రొద్దున్న కాఫీకప్పు పుచ్చుకుంటూవుంటే ఓవిధమైన ఆనందం అతనిలో ఝల్లున ప్రవేశించింది. తనజీవితమార్గం ఇలా మలుపుతిరుగుతుందని ఎన్నడూ అనుకోలేదు. ఆనాటిసాయంకాలంకోసం ఎంతో ఆత్రుత పడుతున్నాడు కుమార్. తనకు ఆమెపేరైనా తెలియదు. ఈసారి కలుసుకున్నప్పుడు తప్పకుండా ఆమెనుగురించిన విశేషాలన్నీ సేకరించాలి. మరెందుకో కాదు. వీలైతే ఆమెకు చేతనైన సాయం చేయటానికే.

కాఫీ త్రాగుతూ అప్పాల్టిపత్రికలోని ముఖ్యమైన శీర్షికలు చూస్తూ పేపరు తిప్పుతున్నాడు. "కాశ్మీర్ సమస్య - సర్ ఓవెన్ డిక్సన్ ఇండియాకు రాక." వగైరాలు. అలా పైపైన చదువుతూ, ఉన్నట్లుండి నిటారున కూర్చున్నాడు. 'అమర్ అజిత్ వీధిలో హత్య' అని చూశాడు. అమర్ అజిత్ వీధి? తను వుండేవీధే. ఆ శీర్షిక క్రింద వున్నదంతా చదివాడు. 'అమర్ అజిత్ వీధిలోని నగలవర్తకుడు రూప్‌నాథ్ జరిగినరాత్రి హత్యచేయబడ్డాడు. అతనిదగ్గిర్నుంచి ఒక నగలసంచి దొంగిలించబడ్డది. హత్యచేసింది స్త్రీ అని ఇక్కడివారంతా భావిస్తున్నారు. రివాల్వరు మోగిన శబ్దం వినిపించినప్పుడు వారు చూడటానికి వచ్చారు. ఒకస్త్రీ పారిపోతూవుండటం గమనించారు. పోలీసులు కనుపెంటనే చుట్టుప్రక్కలప్రాంతాల ఇళ్లు కూడా సోదాచేశారు. కాని ఇంతవరకూ హంతకురాలినిగురించిన విశేషాలు ఏమీ తెలియరాలేదు.

వణుకుతున్న చేతులతో పత్రిక పక్కన పెట్టాడు...రాత్రి తనతో పరిచయమేర్పడిన స్త్రీ రహస్యగాధ కాస్తా బయట పడిపోయింది. అబ్బ, తనెప్పుడూ ఆ స్త్రీ




1 తులము టిన్నులలో అన్నిచోట్ల దొరకును.
శ్రీ అంబాళ్ అండు కంపెని,
తపాలు పెట్టె నెం. 8, మదరాసు.

# సాలెపట్టు

(17-వ పేజీ తరువాయి)

పాతకొంగే. కొద్దిమనిషి. పల్చటి శరీరం. హత్యచేయబోయేముందో స్త్రీలా వేషం వేశాడు. అంచేత స్త్రీయే హత్యచేసిందని అక్కడివారంతా భావించారు. రూప్‌నాథ్ నగలన్నీ అతనివద్దనే దొరికినవి. అతన్ని విచారించేందుకు సిద్ధమవుతున్నారు.'

చెమటపట్టిన నొసలు వణుకుతున్న చేతితో తుడుచుకున్నాడు, కుమార్. పాపం యింతకీ ఆ పిల్ల అమాయకురాలే నన్నమాట! ఏది ఎలా వున్నప్పటికీ, ఎందుచేత పోలీసులను తప్పించుకుని పారిపోతున్నదీ; ఆమె చేసిన నేర మేమిటో కాని ఆమెమాత్రం రూప్‌నాథ్‌ను హత్యచేయలేదు. తనను తాను ఆమెను గురించి తప్పటభిప్రాయం కలిగినందుకు నిందించుకున్నాడు. కాని క్షణకాలం నమ్మరాని ఆలోచన ఒకటి కలిగింది. రాత్రి తను చూసింది; స్త్రీవేషంలో వున్న మహదూలాల్ ఏమోనని, ఆ విషయం ఇప్పుడే తేలిపోతుంది. ఆమె ప్రతాప్ బిల్డింగ్స్‌లో కనిపించకపోతే పోలీస్‌స్టేషనులో విచారించవచ్చు.

వెంటనే నెం. 3 గదికి వెళ్ళాడు. ఆమె, రాత్రి తను ప్రేమించిన యువతే, వచ్చి తలుపు తీసి లోపలికి ఆహ్వానించింది. ఆమె రెండుచేతులూ తన చేతుల్లోకి తీసుకున్నాడు.

'మీరు రానే రారేమో అనుకున్నాను.' చిన్నగా అన్నది. ఆమెముఖం పరిశీలనగా చూశాడు. ఆ కళ్ళల్లో ఆజ్యోతులే ఇప్పుడూ జ్వలిస్తున్నాయి.

'ఆలస్యమైంది క్షమించు. కాని నిన్ను చూడకుండా ఎలా తప్పించుకుంటాను?' అంతే నిజంగా తన ఊహాగానం చెప్పలేదు. ఎలా చెప్తాడు?

'కూచోండి. మీకు నా చరిత్ర అంతా చెబుతా ననిపిస్తోంది' అతనిపక్కనే కూర్చుని చెప్తున్నది.

'రాత్రి మా బాబాయియింట్లోంచి పారిపోయి వచ్చాను. నా తల్లిదండ్రులు పోయినప్పట్నించీ ఆయనదగ్గిరే వుంటున్నాను. నా బుద్ధి ఎరిగినప్పట్నుంచీ నానాహింసలు ఆయన పెట్టాడు. ఆ క్రూరత్వం ఎలాగో ఇన్నాళ్ళూ భరించాను. చివరికి శ్రుతిమించి రాగాన బడ్డది ఆయన వ్యవహారం. రెండో పెళ్ళికి, ఓ వినాయకుడికి - పదిలక్షలున్నాయట. నన్ను బలవంతాన యిచ్చి పెళ్ళి చేద్దామని ప్రయత్నిస్తున్నాడు. ఇహ భరించలేక పారిపోదామని చాలాకాలంనుంచీ ప్రయత్నించాను. నా మనసు ఆయనకి ఎలా తెలిసిందో, నాకు గట్టిగా చెప్పాడు. నేను గడపదాటిన మరుక్షణాన్నే పోలీసులను వెతకటానికి పెట్టిస్తానని చెప్పాడు. సరే, మా స్నేహితురాలి గదికి ఎలాగైతేనేం సుఖంగానే చేరాను మీ దయవల్ల.'

నిశ్చలంగా వుందామని కుమార్ ఎంతగా ప్రయత్నించినప్పటికీ ఆమె చేతులు పట్టుకున్నప్పుడు అతనిచేతులు వణికినై. 'ఈ విషయాలన్నీ నిన్నెందుకు చెప్పలేదు? లేనిపోని బాధలన్నీ తప్పేవిగా!'

'మీరు నన్ను మళ్ళా ఆయనకి అప్పచెప్పుతారేమో నని భయపడ్డాను. ఆయన మీకు తెలుసునాయె. హీరాచంద్ మీకు తెలియదూ? మిమ్మల్ని గురించి చాలాసార్లు చెప్పాడులెండి. ఆయనస్నేహితుల యిళ్ళల్లో ఎక్కడా ఆశ్రయం తీసుకునేదానిని కాదుగాని, మీయింటిదగ్గర కొచ్చేప్పటికి, ఎవరో నన్ను అనుసరిస్తున్నట్లు అనుమానం కలిగి వెంటనే మీ తలుపు తట్టాను.'

'హీరాచంద్?... నా కాయన పెద్ద స్నేహితుడు కాడే. ఏదో వ్యాపారవిషయాల్లో కొంచెం పరిచయ ముంది. ఆయన చాలా మూర్ఖుడని, మొండివాడనీ తెలుసు. ఆయన కో కూతురువరస అయ్యే పిల్ల వుందనీ, చాలా బాధలు పెట్టుంటాడని విన్నాను. కాని నే నెప్పుడూ అనుకోలేదు, ఇంత అందంగా వుంటుందని. అబద్ధాలు చెప్పేదానికంటే నిన్నే ఈ కథ అంతా చెప్తే ఎంత బాగుండేది! నీకు గుర్తు వుందా నే నేమన్నానో "ఒక అబద్ధం చెప్పటానికి నూరు అబద్ధాలతో సాలీడు గూడు అల్లాలి" అని నీకథ ముందుగానే తెలిస్తే...'

'ఇప్పుడుమాత్రమేం? మీరు సాయం చేయనేచేశారు. ఒకవేళ మీకు చెప్పివుంటే ఏమి జరిగేది?'

తన ఊహాగానం ఆమె ఊహించకుండా వుండేందుకు కుమార్ నిశ్శబ్దంగా వున్నాడు.

'కాని, ఇవ్వాళ నిజం ఏమి దాచకుండా చెప్పేద్దామనుకున్నా. కాని మీరు నాలుగింటికి వస్తానని చెప్పి, రాలేదు. నా సంగతే మరిచిపోయివుంటా రనుకున్నాను. నన్ను గురించి మీరు ఏమనుకున్నారు? ఏదో పెద్ద నేరం చేశానని,-ఊc?'

'ఆc లేదు. ఏవిధంగా భావించవలసిందీ నాకు తెలియలా' సాలీడు గూడు అల్లినది తనే అని ఇప్పుడే గ్రహించాడు కుమార్.

'సరే, ఇహ ఏమి చేద్దామని నీ వూహ?'

'ఇంకా ఏమి తేల్చుకోలేదు. మా నాన్నగారు చనిపోతూ యిచ్చిన నగలు తెచ్చుకున్నాను. అవి అమ్మి కొంతకాలం నెట్టుకొస్తాను. సరే, ఎక్కడైనా వుద్యోగం దొరికితే చేద్దామని. రోజుకు రెండు మూడు గంటలు పనివినా సరే. ఎంతకాలమని స్నేహితుల యిళ్లలో? మీరు నాకువుద్యోగం సంపాదించగల రనుకుంటా.'

ఆ యువతి చేయి పుచ్చుకుని కుమార్ మృదువుగా మందహాసం చేశాడు. 'మీ బాబాయి ఒకవేళ చూసినా తీసుకువెళ్ళటానికి వీల్లేని వుద్యోగమే ఇస్తాను. ఆ వుద్యోగంలో రోజుకు రెండు మూడు గంటలపని కాదు. రోజల్లా పనే. మొట్టమొదట గా యింట్లో కాలు పెట్టినప్పుడు ఏమడిగావో గుర్తు వుందా? నీ జీవితమల్లా మా యింట్లో నే నీవు "తల దాచుకోవాలి". అంతకాలమూ నీ హృదయంలో నాకు స్థానమివ్వాలి.'

---

